# నిజామాబాద్-కామారెడ్డి




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



గురువారం 09 మే 2024 02 పేజీలు


## కామారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

- మాచారెడ్డి మండలంలో బిఆర్ఎస్ ఖాళీ - టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక - కాంగ్రెస్ పార్టీలో చేరిన మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావు,మాచారెడ్డి ఉమ్మడి మండలం నుండి సర్పంచులు ఎంపీటీసీలు కామారెడ్డి వైస్ ఎంపీపీ ఉరుదండ నరేష్,రాజంపేట జెడ్పిటిసి హనుమాన్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ,జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో కెసిఆర్, కేటిఆర్, కాంగ్రెస్ పార్టీకి షబ్బీర్ అలీకి జెండా మోసే వాడు ఉండడు అని అహంకారపు మాటలు మాట్లాడారు. కానీ ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి జెండా పట్టేవాడు లేడని అన్నారు.



కెసిఆర్ పర్యటన తర్వాత కూడా భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు. అందరూ కష్టపడి జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీ రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో ఐదు అమలు చేసామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై ఇష్టం లేదు. కానీ కెసిఆర్ మాత్రం మాటిమాటికి ప్రభుత్వాన్ని కూలగొడతామని రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్నందున ఈరోజు కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవడం జరుగుతుందని అన్నారు.

సురేష్ షెట్కర్ మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, బీబీ పాటిల్ తన పది సంవత్సరాల హయాంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదని అన్నారు. ఎన్నో నిధులు తిరిగి కేంద్రానికి వెళ్ళిపోయాయని, బిబిపాటిల్ కు తన వ్యాపారల మీద ఉన్న మోజు ప్రజల సమస్యలపై లేదు. బీబీ పాటిల్ అంటే బిజినెస్ పాటిల్ అని, తన వ్యాపారాలను కాపాడుకోవడానికి మాత్రమే ఎంపీగా కావాలనుకుంటున్నాడని అన్నారు. ఏప్పుడు ప్రజల్లో ఉండేవాన్ని, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్నవాన్ని, అభివృద్ధి చేసినవాన్ని కాబట్టి ఈసారి అవకాశం ఇవ్వండని, సమస్యలన్నీ దగ్గరుండి తీరుస్తానని హామీ ఇచ్చారు.



# 48 గంటల నిశ్శబ్ద కాలం అత్యంత కీలకం

## - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

**కామారెడ్డి బ్యూరో,మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద (సైలెన్స్ పీరియడ్ ) కాలం అత్యంత కీలకమని, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసిజర్ లో పేర్కొన్న విధంగా పోలింగ్ కు 72 గంటలు, 48 గంటల ముందు తప్పక పాటించవలసిన నిబంధనలను వివరిస్తూ సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్టీ టీములు, వ్యయ నియంత్ర అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 13న సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుండగా, అంతకు ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజకవర్గాలవారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. కల్యాణ మండపాలు, మ్యారేజ్ హాళు ,, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జిలు, అతిథి గృహాలలో ఇతర నియోజక వర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను మరింత పటిష్టం చేసి ఇతర నియోజక వర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి అక్రమ రవాణా జరగకుండా ముమ్మర తనిఖీ చేయాలని, 50 వేలకు పైగా నగదు, 10 వేలకు పైగా వస్తువు రవాణాను గుర్తించి స్వాధీన పరుచుకొని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టడం, ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు వాహనాల్లో తరలించడం నేరమని, అటువంటి సంఘటనలపై తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. ఈ నెల 11, 12 తేదీలలో రాత్రి వేళలో ప్రత్యేక నిఘా పెట్టి సి-విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లో ఎటువంటి ప్రచారం చేయరాదని సూచించారు. ఓటు గోప్యత దృష్ట్యా మీడియా ఫొటోలు తీయరాదని కలెక్టర్ కోరారు.



## ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు కల్పించాలి

### : ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**బిక్కనూరు మే 08 సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కు వినియోగించుకునే వారికోసం మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ స్టేషనులను సందర్శించి అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజు త్రాగునీటి వసతి తో పాటు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్న బి ఎల్ ఓ లకు సామాగ్రిని పంపిణీ చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని బి ఎల్ ఓ లకు వడదెబ్బ తగలకుండా స్కార్ఫులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.




## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,అద్దంకి దయాకర్ దిష్టి బొమ్మను దహనం చేసిన బజరంగ్దళ్ కార్యకర్తలు

**ఎల్లారెడ్డి 08 మే సూర్య మేజర్ న్యూస్**

అయోధ్య శ్రీ రామ మందిర ప్రాణప్రతిష్ట మహోత్సవాలను అవమానపరిచి హిందువు మనోభావాలను కించపరిచేలా మాట్లాడినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అలాగే అద్దంకి దయాకర్ హిందువుల పైన అసభ్య కరమైన మాటలు మాట్లాడినందుకు తెలంగాణ రాష్ట్ర బజరంగ్ ధల్ పిలుపు మేరకు ఎల్లారెడ్డి బజరంగ్దళ్ కార్యకర్తలు మండల కేంద్రంలో బుధవారం స్థానిక గాంధీ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అద్దంకి దయాకర్ల దిష్టి బొమ్మను తగులబెట్టి నిరసన వ్యక్తం చేసారు అనంతరం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఎల్లారెడ్డి శాఖ కార్యకర్తలు మాట్లాడుతూ ఇకముందు కూడా ఎటువంటి రాజకీయ నాయకులైనా సరే దేవి దేవతల పైన ఆసభ్యకరమైనటువంటి మాటలు మాట్లాడితే ఊరుకునేదే లేదు వారికి పుట్టగతులు ఉండవ ని తెలిపారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ వినోద్ కుమార్ , నవీన్, తులసి దాస్ ,భరత్,రాహుల్, కిరణ్,ఆకాష్, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు



### రాజకీయ ప్రకటనకు
# అనుమతి తప్పనిసరి: కలెక్టర్

**కామారెడ్డి, మే 08,సూర్య మేజర్ న్యూస్ :**

లోక సభ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గం నుండి పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్ కు రెండు రోజుల ముందు అనగా ఈ నెల 12,13 తేదీలలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రసారానికి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి పొందవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాజకీయపరమైన ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుందని స్పష్టం చేశారు. చివరి క్షణంలో జారీ చేసే రాజకీయ ప్రకటనలు ఓటర్లను తప్పుదారి పట్టించిన సందర్భాలలో బాధిత అభర్థులు అటువంటి ప్రకటనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉండదని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఆవేశపూరితంగా, తప్పుదారి పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనలతో ఓటర్లు ప్రభావితంకాకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 324 నిబంధన ననుసరించి భారత ఎన్నికల సంఘం ఈ నిర్ణయం చేసిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు, పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియా ప్రకటనల (కంటెంట్) ను జిల్లా ఎంసిఎంసి కి రెండు రోజుల ముందు నుంచి సమర్పించి ఆమోదం పొందాలని,న ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన
# మండల బీఎస్పీ నాయకులు



**బిక్కనూర్ మే 08 సూర్య మేజర్ న్యూస్:**

మండల బహుజన్ సమాజ్ వాది పార్టీ నాయకులు బుధవారం రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు ద్యాగాల నవీన్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ వాది పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వారిలో బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు నర్సింగరావు తో పాటు 50 మంది పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

### ఎల్లారెడ్డి మండల కేంద్రంలో
## బిజెపి అభ్యర్థి బి బి పాటిల్‌కి మద్దతుగా
### బైక్ ర్యాలీ నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి

**ఎల్లారెడ్డి ,08 మే, సూర్య మేజర్ న్యూస్**

నరేంద్ర మోడీకి మద్దతుగా బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సాయంత్రం భారీ బైక్ ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ర్యాలీని పట్టణంలోని ప్రధాన రహదారులను మీదుగా నినాదాలు చేస్తూ కాషాయ జెండాలు చేతబునీ స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం చేరుకున్నారు .అనంతరం రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ10 సంవత్సరాలు నరేంద్ర మోదీ అభివృద్ధి చూసిన ప్రజలు ఈ రోజు ఇంత పెద్ద క్యాడర్ సంపాదించుకున్నామని అన్నారు.భారత్‌ను ప్రపంచంలో అగ్రదేశాంగా తీర్చి దిద్దాలనే సంకల్పం 24+7 కష్టపడుతున్నారని అన్నారు. దేశాన్ని వికసిత్ భారత్ 2048 వరకు అభివృద్ధి చెందిన దేశాంగా చూడాలని అన్నారు. ఆయన వెంట ఎల్లారెడ్డి మండలంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ కు ఇంకా రెండు రోజులు గడువు
### పొడిగింపు - తహశీల్దార్ మహేందర్

**ఎల్లారెడ్డి 08 మే సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను ఎల్లారెడ్డి ఓటింగ్ ఫెసిలిటీ సెంటర్,ను మరో రెండు రోజులు పొడిగించినట్లు బుధవారం తహసిల్దార్ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్ కార్యాలయంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తేదీ 4.తేదీ నుండి 8.వరకు జరగవలసి ఉండగా దానికి రెండు రోజులు అదనంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సమయం పెంచడం జరిగింది అని అన్నారు. 9. నుండి 10.తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలోఅసిస్టెంట్ రిటర్నింగ్ అధికారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాను తీసేసే ప్రసక్తి లేదు !
### - షబ్బీర్ అలీ,మదన్ మోహన్ అండా ఉంటుంది



**రామారెడ్డి , మే8, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లాను తీసేసే ప్రసక్తి లేదని కాంగ్రెస్ నాయకుల ఆరోపించారు. ప్రభుత్వ సలహాదా రులు షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ అండ ఉంటుందని అన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, రామారెడ్డి మండలం గిద్ద, ఉప్పల్వాయి గ్రామాల్లో గడప గడపకు ప్రచారం చేస్తూ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించమని చెప్పారు. మంగళవారం మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్రలో భాగంగా కామారెడ్డి లో మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా కావాలా ?వద్ద ? అనడం కామారెడ్డి జిల్లాను తీసేస్తారని అనడం ఆస్యస్ప దమని అన్నారు . కామారెడ్డి జిల్లా కావాలని జిల్లా ప్రజల చిర కాల వాంఛను ఉద్యమ పునాదుల మీద నిర్మాణం చేయబడిందని అన్నారు. ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వంలో కామారెడ్డి జిల్లా ను తీసేసే ప్రసక్తి లేదని అన్నారు. ప్రజలు అపోహలకు గురి కావద్దని అన్నారు. బీబీ పాటిల్ ఎంపీగా పది సంవత్సరాలు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపిగా ఉండి ఏ గ్రామాన్ని గాని అభివృద్ధి పనులు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వస్తే అందరికీ లబ్ధి చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐదు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని ప్రతి ఇంటింటికి చేరవేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మా గౌడ్ గిద్ద ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, కిషన్ గౌడ్ తూర్పు రాజు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాచారెడ్డి ఎంపీపీ

**మాచారెడ్డి మే 8 సూర్య మేజర్ న్యూస్**

మాచారెడ్డి మాచారెడ్డి మండలం ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎంపీటీసీలు సర్పంచులు వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుదం
### - ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ



**రామారెడ్డి , మే 8 , సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుదం అని ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ వారు అన్నారు. కామారెడ్డి సంస్థ ఆధ్వర్యంలో రామారెడ్డి మండలం, పోసానిపేట్ గ్రామ ఉపాది హామీ కూలీలలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాగాంగ ఐ.ఎస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ, ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తన ఓటును ప్రలోభలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవా లన్నారు .ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య బలోపేతా నికి కృషి చేయాలన్నారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని దానికి ఎంతో సార్థకత ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రా యుదం వంటిది ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతీ పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకం ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటువేయాలన్నారు. పోలింగ్ రోజు గ్రామంలో వంద శాతం ఓటు హక్కువినియో గించుకునేల ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. చైతన్య శీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు యువత విద్యార్థులు ,ప్రజలు ఓటరు మహాశయులు ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. భావి భారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకోవాలని తెలిపారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఆర్.డి సిబ్బంది శివాజీ రావు, ఉపాదిహామి కూలీలు పాల్గొన్నారు .

### కాంగ్రెస్ పార్టీలో చేరిన
# వివిధ పార్టీల నాయకులు

**బిక్కనూర్ మే 08 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బుధవారం బిగ్ షాక్ తగిలింది. మండలంలోని బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ తుడుం స్వామి, భారతీయ జనతా పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, గ్రామ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు మన్నె మల్లేశం, బస్వాపూర్ సొసైటీ డైరెక్టర్ ఎరుకల రేణుక తోపాటు గ్రామానికి చెందిన 200 మంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకన్న గారి బాగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి నాయకులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

